# 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో

# విద్యాభివృద్ధికి చర్యలు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- సైకిళ్ల పంపిణీతో ఆడపిల్లల డ్రాప్ ఔట్ తగ్గాలి
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి
- తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి పిండిప్రోలు, బోదులబండ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థినులకు పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను అందజేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఆగస్టు 21:** 497 కోట్లతో పాలేరు నియోజకవర్గ పరిధిలో విద్యా శాఖ ఇన్ ఫ్రా అభివృద్ధికి చర్యలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, గురువారం తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో పర్యటించి పిండిప్రోలు, బోదులబండ జెడ్పీ.హెచ్.ఎస్. పాఠశాల విద్యార్థినులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేసారు. పిండిప్రోలు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో 8 నుంచి 10వ తరగతి చదివే బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా




సైకిల్స్ పంపిణీ చేశామని, ప్రస్తుత సంవత్సరం కొత్తగా 8వ తరగతి వచ్చిన బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. గురువారం తిరుమలాయపాలెం మండలంలో 92, నేలకొండపల్లి మండలంలో 81 సైకిళ్లను విద్యార్థినులకు అందిస్తున్నామని అన్నారు. పేదల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం విస్మరించిన విద్యా శాఖకు ప్రజా ప్రభుత్వం అత్యధికంగా ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. గడిచిన 19 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గంలో 497 కోట్ల రూపాయలు విద్యా రంగంలో ఇన్ ఫ్రా అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, తిరుమలాయపాలెంలో ఐటిఐ కేంద్రం, హస్టల్, కూసుమంచి జూనియర్ కళాశాల మంజూరు చేసామని, పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు. పేద విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి కోరారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి ఆశలు నెరవేర్చేలా పిల్లలు బాగా చదువుకోవాలని, ఉజ్వల భవిష్యత్తు విద్యార్థులకు ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆడపిల్లలు పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల చదువు మానకూడదు అనే మంచి ఉద్దేశంతో పి.ఎస్.ఆర్. ట్రస్టు ద్వారా మంత్రివర్యులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత తరగతులు చదివే బాలికలకు సైకిల్ పంపిణీ చేస్తున్నారని తెలిపారు.



8వ తరగతి నుంచి డ్రాప్ ఔట్స్ పెరుగుతాయని శాస్త్రీయంగా తెలిసిందని, ప్రయాణ భారం దృష్ట్యా బాలికలు చదువుకు దూరం కావద్దని భావించిన మంత్రి 8వ తరగతి చదివే బాలికలకు సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని, సైకిళ్లను బాలికలు సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లో 14 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ఇక్కడ విద్యార్థుల సంఖ్యను 250 కు పెంచేలా పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ప్రారంభించిన మొదటి రోజే విద్యార్థులకు ఏకరూప దస్తులు, వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేశామని అన్నారు. విద్యార్థులకు రెండవ జత ఏక రూప దుస్తులు పంపిణీ పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ వాడటం ద్వారా విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిచెన్ షెడ్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో అందించాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పట్ల ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. నేలకొండపల్లి మండలానికి చెందిన 25 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు బోదులబండ లో జరిగిన



కార్యక్రమంలో చెక్కులను అందజేశారు. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంత్రి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, డిసిసిబి డైరక్టర్ బొర్రా రాజశేఖర్, తహశీల్దార్లు విల్సన్, వెంకటేశ్వర్లు, ఎంపిడివో లు సిలార్ సాహెబ్, ఎర్రయ్య, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, నిర్మల, జిసిడీఓ తులసి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు

# నవభూమి

జిల్లా అనుబంధం

22 ఆగస్టు,2025 శుక్రవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


## భద్రాద్రి జిల్లా రైతాంగానికి సీతారామ ప్రాజెక్ట్

# ఉపయోగపడాలి

- సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలో తీర్మానం ప్రవేశపెట్టిన జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా

**కొత్తగూడెం ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఉపయోగపడేలా సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణం జరగాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. మేడ్చల్ జిల్లాలోని గాజులరామారంలో జరుగుతున్న సిపిఐ నాలుగవ మహాసభ రెండో రోజైన గురువారం సభా వేదిక నుంచి సీతారామ ప్రాజెక్టుపై ఆయన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ ఈ జిల్లా నీటి వనరు మళ్లింపులో ఇక్కడి రైతాంగానికి అన్యాయానికి గురిచేయడం సరికాదని, జిల్లాలోని ఐదు నియోజవర్గాల





రైతాంగానికి సీతారమప్రాజెక్టు నీటిని మళ్లించి జిల్లాలను శస్యశ్యామలం చేయాలని, ఈ తీర్మానాన్ని రాష్ట్ర మహాసభలో ప్రవేశపెట్టి ఆమోదించడం ద్వారా జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న నీటి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరుతూ ఆయన తీర్మానం ప్రవేశపెట్టారు

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వారిని

# ఆదుకోవాలి

- సిఐటియు డిమాండ్

**భద్రాచలం ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** స్థానిక నెహ్రూ మార్కెట్ నందు ఈరోజు తెల్లవారుజామున జరిగిన బ్లీచింగ్ ఫైరింగ్ ప్రమాదంలో నష్టపోయిన పండ్లవర్ధక సంఘం వాళ్ళని ఆదుకోవాలని డిమాండ్ చేసారు. సిఐటియు నాయకులు గురువారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఒక్కసారిగా బ్లాస్టింగ్ జరిగి ఫైరింగ్ లో పెద్ద ఎత్తున మంటలు పైకెగసి జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు షాపులు పూర్తిగా ధ్వంసం అయినాయని ఆ షాపులలో ఉన్నటువంటి బ్లీచింగ్ పౌడర్ ఒత్తిడికి లోనై బ్లాస్ట్ అయిన సంఘటనలో షట్టర్ కూడా ఊడిపోయి దూరంగా పడి అటూ ఇటూ ఉన్న రెండు షాపులు పూర్తిగా దగ్ధమైనాయని పెద్ద ఎత్తున మంటలు చెలరేగి ఆ చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు లోనైనారని తెల్లవారుజామున కాబట్టి ప్రాణ నష్టం జరగలేదని, అదే పగలయితే చాలామంది వ్యాపారులు చుట్టుపక్కల ఉండే వారిని చాలా తీవ్ర నష్టం జరిగేదని కానీ పక్కనున్నటువంటి రెండు పండ్ల షాపులలో ఉన్నటువంటి ఐదు నాలుగు చక్రాల బండ్లు పూర్తిగా కాలిపోయినాయని సుమారు లక్ష రూపాయల పండ్లు మొత్తం ఖాళీ బూడిదయ్యాయని, కావున ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని దీనికి కారకులు ఎవరని ఆ నష్టపరిహారం ఎవరు చెల్లిస్తారని సిఐటియు నాయకులు, ఎంబి నర్సారెడ్డి, బండారు శరత్ బాబు,లు





డిమాండ్ చేశారు.

కావున అధికారులు దీనిపై దర్యాప్తు జరిపి నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ సందర్భంగా జరిగినపై రింగ్ షాపుల్ని సిఐటియు నాయకులు సందర్శించి వివరాలు తెలుసుకున్నారని కావున అధికారులు ఊరికి నడిబొడ్డులో ఇలాంటి ప్రమాదకరమైన బ్లీచింగ్ పౌడర్ లాంటి వాటికి స్టాక్ పెట్టుకోవటానికి పర్మిషన్ ఇవ్వకుండా చూడాలని మరలా ఒకసారి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించాలని అధికారులను కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, మరియు పండ్ల వర్తక సంఘం నాయకులు, వి రాము బాలాజీ, వాసు, శ్రీను, రాము, జానీ, బాలకృష్ణ ,అనేకమంది పండ్ల వర్తక సంఘం నాయకులు, సిఐటియు, నాయకులు పాల్గొన్నారు

# ఈదుల వాగుపై బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు?





**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 21 నవభూమి:** రాజాపురం, మర్రిగూడెం గ్రామాల మధ్య ఉన్న ఈదుల వాగుపై బ్రిడ్జి గత 6 సంవత్సరాలు గడిచిన మొదలు పెట్టని వైనం. తారు రోడ్డు మాత్రం పోశారు. గత ఏడాది ప్రస్తుత ఎమ్మెల్యే కూడా పరిశీలించి స్థానిక రైతులతో మాట్లాడి ఫోటోలు దిగి వెళ్ళారు కానీ ఇంతవరకు ఉసే లేదు. ఇకనైనా మాకు వంతెన నిర్మాణం గురించి ఆలోచించాలని ఇరు గ్రామాల మధ్య రైతులు కోరుతున్నారు.

# మొగరాలగుప్ప పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ, బోనమెత్తిన బడి పిల్లలు



**ములకలపల్లి ఆగస్టు 21 నవభూమి:** శ్రావణమాసాన్ని పురస్కరించుకొని గురువారం ములకలపల్లి మండలం పరిధిలోని ఎంపీపీ ఎస్ మొగరాల గుప్ప ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బోనమెత్తారు. ఈ సందర్భంగా హెచ్ఎం స్వరూప భవాని మాట్లాడుతూ పండుగల ప్రాచుర్యాన్ని తెలిపేందుకు చిన్న ప్రయత్నం అని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా వివిధ పండుగల ప్రాచుర్యాన్ని విద్యార్థులకు విషాధికరించడం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని అన్నారు. అంతరించిపోతున్న కళలు సాంప్రదాయ పద్ధతులను బ్రతికించుకోవాలనే ఉద్దేశంతో విద్యార్థులతో విచిత్ర వేషాధారణలు బోనాల పండుగ పరమార్థాన్ని తెలియజేశా మన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విచిత్ర వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధీర్, బాబూలాల్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు రమాదేవి, దేవి, సౌందర్య గ్రామస్తులు పాల్గొన్నారు

# యూరియా కోసం బారులు తీరిన రైతులు

**గార్ల, నవభూమి, ఆగస్టు 21:** యూరియా కోసం గార్ల కార్యాలయం ఎదుట గురువారం తెల్లవారుజాము నుంచే మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన రైతులు భారీ సంఖ్యలో బారులు తీరి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత ఉండటం, ప్రస్తుత సమయంలో వరి, పత్తి పంటలకు యూరియా తప్పని సరి కావడం, బయట మార్కెట్లో యూరియా అందుబాటులో లేకపోవడం తో రైతులు తంటాలు పడాల్సిన దుస్థితి నెలకొంది. వృద్ధులు, చిన్నారులతో మహిళలు క్యూలో నిలబడ్డారు. క్యూలైన్లలో పలువురు తోపులాట చేసుకోవడం తో గార్ల - బయ్యారం సిఐ రవి కుమార్ ఆధ్వర్యంలో గార్ల ఎస్ఐ రియాజ్ పాష పోలీస్ సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు. సొసైటీ ద్వారా యూరియా విక్రయాల పరిస్థితిని మహబూబాబాద్ ఆర్ డి ఓ కృష్ణ వేణి, గార్ల తహశీల్దార్ శారద, వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, పరిశీలించారు.



# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## ■ టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు డిమాండ్



**ఏనుకూరు, నవభూమి, ఆగస్టు 21 :** ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బి.రామ్ చంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఇరవై నెలలు గడుస్తున్నప్పటికీ ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సీ నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని, బకాయిపడిన ఐదు డిఏ లను వెంటనే విడుదల చేయాలని,హెల్త్ కార్డు ద్వారా వైద్యం అందెలా చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్స్, పిఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిఆర్టి ల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, గురుకుల టైం టేబుల్ ను సవరించాలని,కేజీబీవీ, మోడల్ స్కూల్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేకమార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ మంత్రులు,ఆఫీసర్ల తో కమిటీలు వేసిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత నెల దశలవారీగా ఉద్యమ కార్యచరణ చేపట్టాలని ఈఎస్పిసి నిర్ణయించిందన్నారు. మండల స్థాయి, జిల్లాస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి మెమోరాండాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన లేదన్నారు. అనివార్యంగా ఆగస్టు 23న హైదరాబాదులో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీదేవి, జే.పుల్లయ్య, సీనియర్ నాయకులు రాఘవరావు, శ్యామ్ కుమార్, జి.నాగరాజు, బి. సింగ్యా హతీరామ్, శ్రీధర్, వర్జీనియా, విజయశ్రీ, ఎం. నాగేశ్వరరావు, చంద్ర ప్రకాష్, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పడకేసిన శానిటేషన్ పనులు

## ■ సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు నాయిని రాజు






**ఇల్లెందు ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలను జరపకుండా ఓటమి భయముతో పెండింగ్ చేస్తూ వస్తూ ఉన్నది. ఇదే క్రమంలో గ్రామాలలో శానిటేషన్ పనులు మొత్తం పడక వేసిన పరిస్థితి నెలకొని ఉంది. దీని మూలంగా గ్రామాలలో మునిసిపాలిటీ పరిధిలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి వాసనతో కంపు కొడుతున్నటువంటి తరణం నెలకొని ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విష జ్వరాలతో మలేరియా డెంగ్యూ వివిధ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితుల్లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రామస్థాయి నుండి సర్వేలు నిర్వహించి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ద్వంద వైఖరిని విడనాడి ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించాలని, సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పడదని రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి మాటలలో ఏమాత్రం నిజాయితీ లేదని, మల్టీపర్పస్ వర్కర్లకు కనీసం జీతాలు కూడా చెల్లించే పరిస్థితి లేదని స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీకి నిధులు లేక కనీసం బ్లీచింగ్ పౌడర్లు దోమల నివారణ ఫాగింగ్లు చేయించే పరిస్థితి లేదు అదే విధంగా మురికి కాలువలో పేరుకుపోయిన మురికిని తొలగించే పరిస్థితి లేదు. వివిధ పంచాయతీలో డాక్టర్లు రిపేర్లు ఉన్నాయని పేరుతో చెత్తాచెదారం పేర్కపోయినటువంటి పరిస్థితి నెలకొని ఉంది అందుకనే మండల అధికారులు స్పెషల్ ఆఫీసర్లు తక్షణమే దృష్టిని కేంద్రీకరించి గ్రామాలలో పేర్కొన్న చెత్తచెదారాన్ని తొలగించి శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేస్తూ గురువారం ఇల్లందు ఎంపీడీవో ఆఫీసు ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు హాజరై మాట్లాడాతూ తెలంగాణ రాష్ట్ర లోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి తీరిపై వారు మండిపడ్డారు సంబంధిత అధికారులు తక్షణమే గ్రామాలపై దృష్టి కేంద్రీకరించకపోతే సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉద్యమాలను నిర్వహిస్తామని వారి సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, యాకూబ్ షావలి, ఆర్ బోస్, టౌను నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, వేముల గురునాథం, రంజాన్, మండల నాయకులు అజ్మీర బిచ్చ, బుర్ర రాఘవులు, ఇస్లావత్ కోటేష్, భూక్య పాష, కుంజ సమ్మయ్య, మాలోత్ సోమల తదితరులు పాల్గొన్నారు.

# 12 శాతం స్లాబ్‌ను తొలగించడాన్ని స్వాగతిస్తున్నాం

## ■ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలో భాగంగా 12 శాతంస్లాబ్‌ను తొలగించడం, కొన్ని వస్తువులు మరియు సేవలపై పన్ను రేట్లను తగ్గించడం ఉన్నది. ఈ ప్రతిపాదనకు మేము సూత్రప్రాయంగా స్వాగతం పలుకుతున్నమని జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ఢిల్లీలో జరిగిన జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో ఆయన హాజరై పలు సూచనలు చేశారు. అదే సమయంలో, ఈ ప్రతిపాదనలో భాగంగా కొన్ని ఇతర వస్తువులు మరియు సేవలపై పన్ను రేట్లను పెంచే అంశం కూడా ఉంది అన్నారు. ఈ ప్రతిపాదనలను మరింత లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. దాంతో, వినియోగదారులకు లాభం చేరేలా చూసుకోవడంతో పాటు, రాష్ట్ర ఆదాయాలపై దీని ప్రభావం మరియు దానికోసం ఉండే పరిహార వ్యవస్థను కూడా అర్థం చేసుకోవాలనీ తెలిపారు. జీఎస్టీ కౌన్సిల్ ఇప్పటికే రేటు రేషనలైజేషన్ విషయాన్ని లోతుగా పరిశీలించేందుకు ప్రత్యేకంగా ఒక మంత్రుల సమూహం ఏర్పాటు చేసింది.

## నేడు మండల వ్యాప్తంగా అభివృద్ధి పనుల జాతర



**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 21:** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా శుక్రవారం వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం,శంకుస్థాపన కార్యక్రమాలు జరుగుతాయని ఎంపీడీవో బి సురేందర్ తెలిపారు. పనులు జాతర 2025 కార్యక్రమం నేడు మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో నిర్వహించ నునట్లు తెలిపారు.ఇందులో భాగంగా 2024-25లో పూర్తి చేసిన పనులకు ప్రారంభోత్సవములు,2025-26 సంవత్సరానికి మంజూరుఅయిననూతన పనుల కు భూమిపూజకార్యక్రమాలు చేయటానికి ప్రత్యేకఅధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి పనుల జాతర కార్యక్రమాలలో అన్ని గ్రామాలలో ప్రజలుపాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో సురేందర్ కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఏనుకూరు, నవభూమి, ఆగస్టు 21:** మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి గురువారం పరామర్శించారు. ఏనుకూరు గ్రామానికి చెందిన నునావత్ ప్రేమ్ కుమార్ గత మూడు రోజుల క్రితం మృతి చెందిన సంగతి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చంద్రావతి అతని ఇంటి వద్దకు వెళ్లి ప్రేమ్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నర్ర స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని తెలిపారు. అక్కడినుండి మాజీ ఉపసర్పంచ్ పూర్ణ కంటి మోష అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏన్కూర్ కి చెందిన తమన శంకర్రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఆమె పమర్శించారు. గార్ల ఒడ్డు గ్రామానికి చెందిన రేగళ్ల రాధమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇటికాల రాజు, స్వర్ణ కృష్ణయ్య, చిట్టూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రానికి కాంపౌండ్ నిర్మించాలని విజ్ఞప్తి

**జూలూరుపాడు, ఆగస్ట్ 21 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని అనంతారం గ్రామం నందు చిన్నారులు,బాలింతలు,గర్భిణీలకు పౌష్టికాహారం అందించి పాఠాలు బోధించే అంగన్ వాడి కేంద్రానికి చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడం వలన పశువులు, ఇతర జంతువులు యదేచ్ఛగా తిరగటం వలన అపరిశుభ్రంగా,అసౌకర్యంగా ఉందని తక్షణమే అధికారులు స్పందించి కాంపౌండ్ నిర్మించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.




# పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- నిరుపేద పిల్లలకు విద్యావంతులు చేయడమే నా లక్ష్యం
- ఉన్నవాడితో సమానంగా పేద పిల్లలు చదువులలో ఉన్నతంగా ఎదగాలి







**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు21-** తిరుమలాయపాలెం మండలం, పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కాకరవాయి బచ్చోడు పైనంపల్లి సుబ్లేడ్ బీరోలు జల్లేపల్లి కొక్కిరేణి తిరుమలాయపాలెం తెట్టెలపాడు పిండిప్రోలు పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 91 సైకిల్ ను నిరుపేద పిల్లలకు ఉచిత సైకిల్లో పంపిణీ కార్యక్రమం చేసినారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లకుండా ఉండేందుకు మా పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పేద పిల్లల ఉన్నత చదువులకు సుదూర ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యం లేక నడిచి వచ్చే పిల్లల సౌకర్యార్థం మా సొంత పి ఎస్ ఆర్ ట్రస్ట్ నుండి పిల్లలకు సైకిల్ పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పినారు. పేద పిల్లల ఔన్నత్యాన్ని పెంపొందించి అభివృద్ధి పథంలో అన్ని రంగాలలో నిలపటమే ఇందిరమ్మ ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఏ ఒక్కరు కూడా చదువుల విషయంలో వెనకడుగు వేయకుండా చదువుకోవాలని విద్యాపరంగా ప్రభుత్వం నుండి కావలసిన మౌలిక సదుపాయాలు అన్నింటిని ప్రభుత్వం ఏర్పరుస్తుందని పేదరిక అనే భేదం లేకుండా విద్యను అభ్యసించాలని. అదేవిధంగా జిల్లా ప్రాథమికోన్నత పాఠశాలలు ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పిల్లలకు మెరుగైన విద్యను అందించి పిల్లలకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చదువు చెప్పాలని దేనితోపాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని గ్రామంలోని కుటుంబాలలో ఉన్న పిల్లలని ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్ళించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రైవేటు పాఠశాలలలో పిల్లలు చేరకుండా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని. ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను ఇంకా ఘనంగా పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఎంఈఓ శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయురాలు ఎం బి ఎం జ్యోతి విజయ్ కుమారి ఉపాధ్యాయులు పెసర ప్రభాకర్ టీ తులసి ఫిజికల్ డైరెక్టర్ ఎస్ సుజాత సిఆర్పి పప్పుల స్పందన వి వేణు పి లలిత టి సునీత వలి ఉమారాణి లక్ష్మణ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి డైరెక్టర్లు ఉప్పునూతల నాగేశ్వరరావు జడల నగేష్ మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు కుప్పల అశోక్ బోడ మంగీలాల్ నాయక్ మిరియాల విక్రం రెడ్డి పోట్ల కిరణ్ దూదిమెట్ల వెంకట్ లంజపల్లి శ్రీనివాస్ వెన్నం సుధాకర్ రెడ్డి తాటికొండ కిరణ్ సిరి గద్దె ఉపేందర్ గుగ్గిళ్ళ అంబేద్కర్ షేక్ సైఫుద్దీన్ చామకూరి శ్రీనివాస్ పప్పుల సుధాకర్ దొడ్డ గురవయ్య రావూరి యాకుబ్ రావు తదితరులు పాల్గొన్నారు

# అపరిశుభ్రంగా ఏజెన్సీ గ్రామాలు

- గుండాల మండల ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన
- సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా నేతలు
- పట్టించుకోని పాలక ప్రభుత్వాలు
- రోగాల బారిన పడుతున్న ఏజెన్సీ ప్రజలు



**గుండాల ఆగస్టు 21 నవభూమి:** సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఆ పార్టీ నాయకులు మండల అధికారి ఎంపీడీవోకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని తీసుకున్న ఎంపీడీవో ప్రభుత్వానికి ఈ విషయాలు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, పార్టీ జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్, పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి రెండవ సంవత్సరము దగ్గర పడుతున్న నేటికీ గ్రామ పంచాయతీలకు, మున్సిపల్ కార్యాలయాలకు నిధులు అందజేయక గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు అపరిశుభ్రంగా మారిపోతున్నాయని, కనీసం బ్లీచింగ్ పౌడర్, శానిటేషన్, మురికి కాలువల శుభ్రం చేయుటకు కూడా నిధులు లేని దౌర్భాగ్య పరిస్థితుల్లో అధికారులు ఉన్నారని వారన్నారు. దోమల నివారణ చేపట్టలేని పరిస్థితిల్లో దోమలు విపరీతంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెరిగాయని, దానితో పేద ప్రజలు విషజ్వరాల బారిన పడి మగ్గుతున్నారని వారన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు, గ్రామపంచాయతీ నిధులతో సంబంధం లేకుండా నేరుగా ప్రతి నెల రెండవ తారీఖున చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామాల్లో మురికి కాలువలు శుభ్రం చేసి, బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, వీధి దీపాలు పెట్టించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నాయకులు పూనెం లక్ష్మయ్య, కోడూరి జగన్, ఈసం సింగన్న, వూకె బాబు, పూనెం ప్రభాకర్, ఎట్టి సురేష్, వజ్జ ధర్మరాజు, పూనెం పాపయ్య, పూనెం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను బ్లాక్‌లో అమ్మితే కఠిన చర్యలు



**టేకులపల్లి ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి :** యూరియాను బ్లాక్ చేసి ఎక్కువ రేటుకు అమ్మితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇల్లందు ఏ డి ఏ జి.లాల్చంద్, టేకులపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్. అన్నపూర్ణ హెచ్చరించారు. గురువారం వారు మండల పరిధిలోని కోయగూడెం, టేకులపల్లి గ్రామాల్లోని ఎరువుల షాపులను తనిఖీ చేశారు. అనంతరం డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రైవేటు డీలర్లకు యూరియా వస్తే, సదరు ఆ యూరియా స్టాక్ ను వ్యవసాయ శాఖ అధికారులు కూపన్లు జారీ చేస్తారని, వాటి ద్వారా మాత్రమే విక్రయించాలని తెలియజేశారు. అదే విధంగా యూరియా స్టాక్ రాగానే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారికి తెలియజేయాలని వారు పేర్కొన్నారు. అదేవిధంగా నానో ఏరియా, డిఏపి పైన రైతులకు అవగాహన కల్పించాలని వారు డీలర్లకు తెలిపారు.

# గుండాల పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ చంద్రభాను తనిఖీ





**గుండాల ఆగస్టు 21 నవభూమి:** ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం గుండాల పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది కిట్ బ్యాగులు, రికార్డులు, నేరాలకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేశారు. ప్రతి నేరాన్ని సమగ్రంగా దర్యాప్తు చేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచిస్తూ, వాగులు పొంగిపోవచ్చని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ యల్. రవీందర్, ఎస్.ఐ సైదా రవూఫ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# నాసిరకం వంటకాల వల్లే అస్వస్థత

కల్లూరు గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల సబ్ కలెక్టర్ తనిఖీ

- పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- ఐటీడీఏ పిఓ రాహుల్

**కల్లూరు, నవభూమి, ఆగస్టు 21:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి చదువుతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణ పట్ల హెచ్ఎంలు, వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం నాడు కల్లూరులోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాల కూరగాయలు, భద్రపరిచే స్టోర్ రూమ్, స్టాక్ రూమ్, విద్యార్థినిలకు వండిన ఆహారాన్ని పరిశీలించి విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారము అందిస్తున్నది లేనిది విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాల చరిత్ర స్టేట్ లెవెల్ లో మార్మోగిపోయిందని, విద్యార్థినిలకు నాసిరకం ఆహారం అందించడం వలన ఆసుపత్రిపాలయ్యారని ప్రతిరోజు కంప్లైంట్ లు వస్తూనే ఉన్నాయని ఇటువంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. మెనూ ప్రకారము పిల్లలకు సమయానుకూలంగా వేడిగా ఉన్నప్పుడే ఆహారము అందించాలని అన్నారు. వంట చేసే సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, పిల్లలకు వండిన ఆహారము ముందుగా సంబంధిత సిబ్బంది తిన్న తర్వాతనే విద్యార్థినిలకు వడ్డించాలని అన్నారు. పిల్లలకు వంట చేయడానికి అందించే ఆహార సామాగ్రి పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే వంట చేసే సిబ్బందికి అందజేయాలని, వంట చేసే సిబ్బంది వంట పాత్రలను ఒకటికి రెండుసార్లు కడిగి పూర్తి స్థాయిలో శుభ్రమైన తర్వాతనే వంట చేయాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున పాఠశాల పరిసరాలలో రాత్రిపూట విష పూరితమైన క్రిమి కీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున పిల్లల ఎవరు బయటికి రాకుండా చూడాలని అన్నారు. హెచ్ఎం ఉపాధ్యాయులు అందరూ స్థానికంగా ఉండాలని, ఏఎన్ఎం ప్రతిరోజు విద్యార్థినిల యొక్క ఆరోగ్య స్థితిగతులను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంహెచ్వో సైదులు, హెచ్ఎం శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.











# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మణుగూరులో భారీ ర్యాలీ



**మణుగూరు ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మణుగూరు తహసిల్దార్ కార్యాలయం నుండి పూల మార్కెట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచశాంతి వర్ధిల్లాలని, పాలస్తీనా ప్రజలను రక్షించాలని నినాదాలు చేస్తూ శాంతియుత నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో హిట్లర్ యూదులను ఊచకోత కోసి వేలాది మందిని చంపితే యూదులు తమ రక్షణ కోసం ఉండడానికి ఏ దేశం సహకరించకపోతే తల దాచుకోవడానికి యూదులకు పాలస్తీనాలో చోటిచ్చిన పాపానికి పాలస్తీనాలో ఇజ్రాయిల్ దేశం ఏర్పాటు చేసుకోవడమే కాకుండా పాలస్తీనాలో మెజారిటీ భూభాగాన్ని ఆక్రమించుకొని, కొద్దిపాటి భూభాగానికి పాలస్తీనాను పరిమితం చేయడమే కాకుండా పూర్తిగా పాలస్తీనా దేశాన్ని లేకుండా చేయాలనే దుర్బుద్ధితో స్కూల్ ల మీద, హాస్పిటల్ ల మీద బాంబులు




వేస్తూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా మారణ హోమం సృష్టిస్తుందన్నారు. వారికి ఆహారం, మందులు అందకుండా చేసి ఆకలి చావులకు ఇజ్రాయిల్ గురి చేస్తూ, పాలస్తీనా జాతి హననానికి పాల్పడుతుందన్నారు. ఇది దుర్మార్గమన్నారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ప్రపంచ శాంతి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ (ప్రజాపందా) నాయకులు ముద్దా. బిక్షం, ఆర్. మధుసూదన్ రెడ్డి, మల్లెల. రామయ్య, టిడిపి నాయకులు వట్టం. నారాయణ, పూర్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఏ. చంద్రం, ఎం. నాగేశ్వరావు, ఎస్ డి. నాజర్ పాషా, సిపిఎం నాయకులు నెల్లూరు. నాగేశ్వరరావు, సత్తరపల్లి. సాంబశివరావు, నైనారపు. నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, రాయల. బిక్షం, సీతారాములు, కాంగ్రెస్ నాయకులు కూచిపూడి. బాబు, గుండ్ల వెంకటేశ్వర్లు ఎండి. రహీమ్ పాషా, బి ఆర్ ఎస్ నాయకులు యూసఫ్, జావీద్, హబీబ్, ముస్లిం మిల్లత్ కమిటీ నాయకులు ఎండి. ఇస్మాయిల్, ఎండి. సిరాజ్ పాషా, ఎండి ముస్తఫా, బీసీ సంఘం నాయకులు బుర్ర. సోమేశ్వర్ గౌడ్, పెనుగొండ. సాంబశివరావు, బింగి. రమాదేవి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము.హుస్సేన్, కొండయ్య పి. కళ్యాణ్ బాబు, మాల మహానాడు నాయకులు వి. నరేష్, మెకానిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే. బోస్, ఎస్ కే. బాబా, పి. సింహాచలం డిగ్రీ, జూనియర్ ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# 25,26 తేదీలలో మండల స్థాయి పాఠశాలల క్రీడలు

**జూలూరుపాడు, ఆగస్ట్ 21 (నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వ పాఠశాలల మండల స్థాయి క్రీడా పోటీలుు ఈ నెల 25,26 తేదీలలో నిర్వహించ నున్నట్లు మండల విద్యాశాఖాధికారి జుంకీలాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ కార్య క్రమ ఏర్పాటు గురించి గురువారం పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులతో స్థానిక ఎం ఆర్ సి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.మండల స్థాయి క్రీడలు స్థానిక జూలూరుపాడు ఉన్నత పాఠశాల యందు నిర్వహించబడునని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులను ప్రోత్సహించి జిల్లా స్థాయిలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, లక్ష్మి నరసయ్య, కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మజ, వ్యాయామ ఉపాధ్యాయుల యుగంధర్, సురేఖ, అరుణ, కనకమ్మ, నాగమణి, త్రివేణి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులు మరో ఉద్యమానికి సిద్ధం

## రోడ్డు ప్రమాదంలో మరణించిన లాకావత్ చంద్రమ్మ కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియాతో ఆదుకోవాలి




**కొత్తగూడెం ఆగస్టు 21 నవభూమి జిల్లా బ్యూరో:** సమగ్ర శిక్షా ఉద్యోగులు గత సంవత్సరం 10 డిసెంబర్ 2024 నుండి సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం 6 జనవరి 2025 న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో చర్చలు జరిపి నాన్ ఫైనాన్షియల్ అంశాలు రెండు నెలల్లో అమలు చేస్తామని 6 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు అమలు చేయకపోవడం, విధి నిర్వహణలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 175 మంది వరకు చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లేకపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తాము అని స్వయాన ప్రస్తుత ముఖ్యమంత్రి గారే హామీ ఇచ్చి ఇప్పటి వారికి అమలు చేయలేదు. ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి కూడా ముఖ్యమంత్రి గారే అయినప్పటికీ ఇప్పటి న్యాయం జరగకపోవడం చాలా బాధాకరం.
ప్రజా ప్రభుత్వం అని నమ్మకంతో రెండు సంవత్సరాలు వేచి చూసినా ఇప్పటికి మాకు ఎటువంటి న్యాయం చేయలేదు. ప్రభుత్వం వెంటనే సమ్మె హామీలు అమలు చేయకపోతే మరో తెలంగాణ ఉద్యమం ప్రారంభం అయిన భద్రాద్రి జిల్లా నుండే మరో పోరాటం మొదలు పెడతాము. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందు భట్టు, మహిళా అధ్యక్షురాలు తులసి, ఎస్ ఓ శారదా, అరుణ, విజయ, రీనా, ఈశ్వరి, అనూష, ఆమని మరియు కెజిబివి సిబ్బంది హాజరయ్యారు.

# కీర్తి నగర్ కాలనీలో రోడ్డు సమస్యల పరిష్కారానికి కృషి

**అల్వాల్,నవభూమి ప్రతినిధి, ఆగస్టు 22:** కీర్తి నగర్ అసోసియేషన్ సభ్యులు, మచ్చ బొల్లారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ధర్మకాంట నుండి డి-మార్ట్ వెళ్లే రోడ్ గ్రీన్ ల్యాండ్స్ ఎంక్లేవ్ కాలనీ మెయిన్ ఎంట్రీ వరకు రహదారి సమస్యను వివరించారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు, "ఈ రహదారి 15 నుండి 20 కాలనీలకు నివాస మరియు వాణిజ్య అవసరాల కోసం అత్యవసరం" అని పేర్కొంటూ, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్ పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, కీర్తి నగర్ అసోసియేషన్ సభ్యులు మచ్చ బొల్లారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ను ఎస్.ఈ. చిన్నారెడ్డి, ని కలిసి, కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్య అయిన సీసీ రోడ్ నిర్మాణం కోసం వినతిపత్రాన్ని సమర్పించారు

# ఉత్సాహంగా ఆడి పాడిన కాకర్ల పద్మశాలీలు

**జూలూరుపాడు, ఆగస్టు 21 (నవభూమి ప్రతినిధి)-** మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రావణ మాసంలో జరుపుకునే వన భోజనాలు కార్య క్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. గ్రామానికి చెందిన వివిధ ప్రాంతాలలో స్థిర పడిన బంధు మిత్రుల ఆగమనం తో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శనగా బాణా సంచా మోతలతో,సంగీత వాయిద్యాలతో సంతోషంగా పాలగుట్ట వద్ద శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయం సమీపంలో ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ఆడి పాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మ నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ పద్మశాలీ కుల బంధువులంతా ఐకమత్యంతో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐకమత్యంతో సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేందుకు అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సోబ్బని



సూర్యం, గ్రామ అధ్యక్షులు సోబ్బని శ్రీను,పడమట నర్సాపురం గ్రామ అధ్యక్షులు పెంటి శ్రీను, సీనియర్ జర్నలిస్ట్ గుండా సత్యనారాయణ, మహిళా సంఘం నాయకురాలు తుమ్మ విజయలక్ష్మి, సంఘం నాయకులు కొండె వెంకటేశ్వర్లు,కొక్కుల సూరయ్య,కొక్కుల సంతోష్, కొండె రమేష్,సోబ్బని లాలయ్య,పోలూరి అప్పయ్య,పోలూరి మురళి, కొండె శ్రీనివాస్,దాసరి నాగయ్య, పోలూరి వెంకటప్పయ్య, కొండే సాయి,రాయల రమేశ్ తది తరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనకు మహాధర్నా

- ఈనెల 23న చలో హైదరాబాద్
- టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు

**ఆళ్లపల్లి అగస్టు 21 నవభూమి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూ ఎస్ పి సి) ఆధ్వర్యంలో మూడంచల పోరాట కార్యక్రమాలలో చివరిదైనా మహాధర్నా కార్యక్రమాన్ని ఈనెల 23న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు.
విలేకరులతో వారు మాట్లాడుతూ అమలు గాని ప్రభుత్వ హామీలకు ఉపాధ్యాయులు పోరు బాట పట్టరాని అన్నారు. పాలకులు మారిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో పెద్ద మార్పు ఏమి లేదు. ఉపాధ్యాయులకు విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. పైగా కొత్త సమస్యలు ప్రారంభమవుతున్నాయి. విద్యారంగంలోని పాఠశాలల మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనేకసార్లు చర్చలు జరిపి ప్రాతినిధ్యం చేసిన ఫలితం లేనందున అనివార్య పరిస్థితులలో ఉపాధ్యాయులు ఆందోళన బాట పట్టవలసిన సమయం ఆసన్నమైందన్నారు. అధికారం రాగానే మెరుగైన పిట్ మెంట్ తో పి



ఆర్ సి ఇస్తామని, పెండింగ్ లోని కరువు భత్యం (డి.ఏ ) బకాయిలను వెంటనే చెల్లిస్తామని, మెరుగైన సౌకర్యాలతో హెల్త్ కార్డు రూపొందిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఊక దంపుడు ఉపన్యాసాలతో కాలం వెల్ల బుచ్చుతున్నారు. సిపిఎస్ ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చపోగా దాని ప్రస్తావనే తేవడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల సమస్య లను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోత్ భోజ్యా, ఈసం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

- నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్లకు సన్మానం



**మేడ్చల్- ఆగస్టు 21 :(నవభూమి ప్రతినిధి)-** మేడ్చల్ జిల్లాలో ఇద్దరు మున్సిపల్ కమిషనర్లు బదిలీ అయ్యారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ గా బదిలీ అయ్యారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ గా ఆర్ వెంకట గోపాల్ బదిలీపై వచ్చారు. గజ్వేల్ మున్సిపాలిటీలో మేనేజర్ గా పనిచేస్తున్న వెంకట గోపాల్ కు పదోన్నతి కల్పిస్తూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేశారు. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన వెంకట గోపాల్ పదవి బాధ్యతలను చేపట్టారు.కొత్త కమిషనర్ కు సన్మానం చేశారు.గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి



పేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కు నూతన కమిషనర్‌గా నియమితులైన వెంకట గోపాల్ ను కాంగ్రెస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బండారి నరేందర్, కందాడి నరేందర్ రెడ్డి, బైరి ఈశ్వర్, రమణారెడ్డి, కౌకుంట్ల బాబు రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు కోమలత, మాజీ కౌన్సిలర్ రాజేందర్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, సాయిపేట మల్లేష్ యాదవ, ఫిలిప్స్, మాజీ కౌన్సిలర్ సుధాకర్, సురేందర్ రెడ్డి, బలరాం రెడ్డి, నాగార్జున రెడ్డి, వినోద్, సంపత్, వీరస్వామి, ఎర్రోళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## వీరజవాన్ కుటుంబానికి మిత్రుల సాయం



**కారేపల్లి, నవభూమి, ఆగస్టు 21:** జమ్ము కాశ్మీర్ బోర్డర్‌లో వీరమరణం పొందిన వీరజవాన్ బానోత్ అనిల్‌కుమార్ కుటుంబానికి బాల్య స్నేహితులు విద్వాన్ హైస్కూల్ 2009 బ్యాచ్ సభ్యులు రూ. లక్ష అర్థిక సాయం అందజేశారు. గురువారం అనిల్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన స్నేహితులు తోటి మిత్రుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పిస్తూ భావోద్వేగానికి గురైనారు. అనిల్ వీరమరణం దేశ ప్రజలకు స్ఫూర్తి దాయకమన్నారు. అనిల్ కుమార్ ధైర్యం ఎల్లప్పుడూ విద్వాన్ హైస్కూల్ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఐక్యత, స్నేహబంధం విలువను విద్వాన్ హైస్కూల్ 2009 బ్యాచ్ సమాజానికి తెలియజేశారు. ఈసందర్భంగా అనిల్ భార్య రేణుకా, 8 నెలల బాలుడు, తల్లిదండ్రులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 21-** వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూ భారతి చట్టం అవగాహన,ఇందిరా మహిళా శక్తి, నూతన రేషన్ కార్డులు,మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు, పరిసరా పరిశుభ్రత అనే అంశాలపై, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందంచేలి ప్రదర్శన నిర్వహించడం జరిగింది.
ప్రోగ్రాంలో పాల్గొన్న కళాకారులు 01. షేక్ బాబాజీ 02, అన్నేమల్లె బిక్షపతి 03, లింగా శ్రీనివాస్ 04, వసంత లక్ష్మి 05, కరుణ 06, అమూల్య 07, జ్యోత్స్న 08, సత్యవాణి (మరియమ్మ) 09, నిఖిలేశ్వర్ 10, దీక్షిత 11, శ్రీనివాసరాజు, పాల్గొన్నారు

## రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రావుల శేషగిరీ

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 21:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం దేవేందర్ నగర్ మండలఆఫీస్ ముందు రోడ్డు పనులను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

# సీతారాం ప్రాజెక్ట్ నిర్మించకుండా వైరా నదికి నీళ్లు ఎలా?

- కాంగ్రెస్ అనుయాయులకే
- ఇందిరమ్మ ఇళ్ళు
- అక్రమ గ్రావెల్ తోలకాలను ఆపాలి
- మండలంలో అన్నిఎన్నికలలో సిపిఎం
- పోటీ...పోతినేని



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్ట్ 21 :** మధిర ఎర్రుపాలెం మండలాలకు సాగర్ జలాలు మూడవ జోన్ నుండి రెండవ జోన్ కు మార్చి వైరానది నుండి గోదావరి నీటిని మళ్లించి రెండు మండలాల బీడు భూములను సస్యశ్యామలం చేస్తామని చెబుతున్న భట్టి విక్రమార్క సీతారాం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు విడుదల చేయకుండా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా వైరా నదికి నీళ్లు ఎక్కడినుండి వస్తాయో చెప్పాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులుపోతినేనిసుదర్శన్ రావు ప్రశ్నించారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారంనల్లమోతులహనుమంతరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పోతినేని సుదర్శన్ రావు హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమంగా తోలుతున్న గ్రావెల్ తోలకాలను ఆపాలని డిమాండ్ చేశారు.మిర్చిధర గత సంవత్స రం క్వింటా 24 వేలు ఉంటే ఈనాడు 12 వేలకుకూడాకొనేదిక్కులేకుండాపోయిందని,ప్రతి వస్తువులరేట్లు పెరుగుతుంటే రైతు పండించే పంటలకు మాత్రం రేట్లుపెరగవా అని ప్రశ్నించారు.కోళ్ళు,పాడి పరిశ్రమలు, వ్యవసాయ తదితరరంగాలన్నీ దివాలా తీస్తున్నాయని అన్నారు.ప్రజలకు కష్టం వస్తే కనిపించేది కమ్యూనిస్టులని,ఎక్కడ కష్టం ఉన్న అక్కడ కమ్యూనిస్టులు ఉంటారని తెలిపారు.ఎన్నికలలో డబ్బు లు పనిచేయవని,ఎవరుసహాయంచేస్తారో వారినిప్రజలుగుర్తుంచుకుంటారనిఅన్నారు.తెలంగాణలో బిజెపి బలపడాలని చూస్తుందనిదానిని తిప్పికొట్టాలనిపిలుపునిచ్చారు.అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలుఅంటూ ప్రచారంచేసిన భట్టి విక్రమార్క సంతకం పెట్టి 6 గ్యారంటీల కార్డు ప్రజలకు ఇచ్చి భద్రపరచుకోమన్నా రని,ఇప్పుడు ఆకార్డును ఏం చేసుకోవాలో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు.మహిళ లకు గృహలక్ష్మి పథకం ద్వారా 2,500 వందల రూపాయలు ఇస్తానని రెండు సంవత్సరాలకు 60 వేలు రావాలని అవి ఇవ్వకుండా 60 రూపాయల ఫ్రీబస్ టికెట్ ఇచ్చి మహిళలను మోసం చేస్తున్నారని అన్నారు.మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెబుతున్నారని ఈ రెండు సంవత్సరాలలో ఎంతమంది మహిళలను కోటీశ్వరులను చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ భరోసా క్రింద ఉపాధి హామీ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి మహానుభావురాలు ఇందిరాగాంధీ పేరుపెట్టి ఆమెపేరు చెడగొడుతూ మహిళ లను దగా చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా పాలన పేరుతో గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులు సేకరించారని ఇల్లులేని నిరుపేదలదరఖాస్తులు ఏమ య్యాయని ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ తమ అనుయాయులకు మాత్రమే ఇళ్లను మంజూరు చేశారని ఇది మీ సొమ్మా ప్రజల సొమ్మాని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ ఇటువంటి తప్పుడు పద్ధ తులు అవలంబించి మట్టి కొట్టుకు పోయిందని,కాంగ్రెస్ కి కూడా అదేగతి పడుతుందని హెచ్చరించారు.కామ్రేడ్ బోడేపూడి వెంకటేశ్వరరావు గతంలో సిపిఎం పార్టీ కార్యకర్తలకే ఇళ్లు కేటా యించారా అని అన్నారు.అర్హులైన నిరు పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రైతురుణమాఫీ కొండె క్కిందని,గతంలో రైతు భరోసా అందరికీ వేయలేదని స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతులందరికీ రైతు భరోసా వేశారని ఇది రైతులందరికీ అర్థమవు తుందని అన్నారు.కాంగ్రెస్ అభివృద్ధిపై కాకుండా కమిషన్ల కొరకు పనులు చేస్తున్నారని విమర్శించారు.రైతులకు యూరియా దొరకక తమ చెప్పులను సీరియల్ లో పెట్టుకుంటున్నారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని అన్ని స్థానాలకు పోటీ చేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు.దివ్వెల వీరయ్య మాట్లాడుతూ అక్రమ గ్రావెల్ తోలకాలపై తహసిల్దార్ కు ఆర్టిఐ ద్వారా సమాచారం కోసం దరఖాస్తు చేశామని అన్నారు. అడ్డు అదుపులేని గ్రావెల్ తోలకాలను అదుపు చేయాలని అట్టివారి పైచట్టపరంగా చర్య లుతీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మడిపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి మద్దాలప్రభాకర్ రావు ,గొల్లపూడి కోటేశ్వరరావు,సగుర్తి సంజీవ రావు,షేక్ లాల,దూదిగంబసవయ్య,మేడ గాని తిరుపతిరావు,షేక్ నాగులమీర, నాగులవంచ వెంకట్రామయ్య,మందడపు ప్రభాకర్, రాములు,చిత్తారు కిషోర్,కూడెల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఇన్‌స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమం

- పాల్గన్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**పాల్వంచ టౌన్ ఆగస్టు 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల కమలాపురంలో ఇన్స్పైర్ మరియు ఇగ్నైట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మేటిమేషన్ విద్యార్థులకు ప్రేరణ, నడవడిక, జ్ఞానం అనే అంశం కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు ప్రేరణ అనేది చాలా ముఖ్యం, జ్ఞానం అంటే కేవలం పుస్తకాలలో ఉన్నది మాత్రమే కాదు, అది విద్యార్థుల జీవితాన్ని అర్థం చేసుకోవడానికి సహాయ ఉపయోగపడుతుందని అన్నారు. జ్ఞానం అంటే కేవలం పుస్తకాలలో ఉన్నది మాత్రమే కాదు విద్యార్థుల జీవితాన్ని అర్థం చేసుకోవడానికి జ్ఞానం అవసరమని ఆయన అన్నారు. విద్యార్థులలో ఉండే అంతర్గత నైపుణ్యాలను వెలికి తీసి ఉపాధ్యాయులు సర్వశక్తుల కృషి చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు సామాజిక దృక్పథం, నడవడి జ్ఞానం, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు లెర్నింగ్ అండ్ ఎర్నింగ్ బాగా న నేర్చుకున్నప్పుడే ఆర్థికంగా విద్యార్థులు నిలబడతారని, విద్యార్థులు అర్థం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా దమ్మపేట సహాయ గిరిజన అభివృద్ధి అధికారి చంద్రమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రేరణ అనేది ముఖ్యమని అన్నారు. ఉపాధ్యాయులు లక్ష్యాలను ఏర్పర్చుకోవడం లక్ష్యాలను సాధించే విధంగా విద్యార్థులకు జ్ఞానం పెంపొందించే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులు చదవడానికి పుస్తక అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతాయుతంగా ఉండి చదువు పైన దృష్టి జ్ఞానం, నడవడిక ప్రేరణ పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఇన్స్పైర్ మరియు ఇగ్నైట్ కార్యక్రమంలో మెంటల్స్ కా సంపత్, నవీన్, జైపాల్ ఈ కార్యక్రమానికి వ్యవహరించారు. ఈ





కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు గోవింద్, ఉపాధ్యాయులు రామ్ కిషన్, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, లక్ష్మీబాయమ్మ, వెంకటేశ్వర్లు, ప్రత్యూష, సూర్యనారాయణ, వెంకన్న, భానుచందర్, రాందాస్, సుందర్, రమేష్, సుందరం, రమేష్, సి ఆర్ టి రవి, సూరయ్య, కృష్ణకుమారి, భీమ్ రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



